GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు



బుధవారం 03-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# “తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతోంది

- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు
- సంక్షేమం -- అభివృద్ధి -- సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహ
- అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం
- స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ ముఖ్య వ్యాఖ్య
- “ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి, ప్రతి వర్గానికి సామాజిక న్యాయం అందించడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం” అని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:**

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,

2లో

## తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం



- సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.....
- అభివృద్ధి, భద్రతలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శం.....
- ప్రజల భద్రతే అభివృద్ధికి పునాది...

7లో

## కాంగ్రెస్ పై జ్యోతి పండాల్ ఫైర్..

- జహీరాబాద్ రాజకీయాల్లో హీట్ పెంచిన వ్యాఖ్యలు
- మహిళల రక్షణ గురించి మాట్లాడే ముందు, తమ చుట్టూ జరుగుతున్న ఘటనలకు సమాధానం చెప్పాలి.
- జహీరాబాద్ ప్రజల సమస్యలు కనిపించకపోయినా, రాజకీయ ప్రదర్శనలు మాత్రం బాగా కనిపిస్తున్నాయి
- చెప్పేది మహిళా సాధికారత... చేసేది మౌన రాజకీయమా..?
- నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రజల ప్రశ్నలకు బహిరంగంగా సమాధానం చెప్పాలి
- మహిళల గౌరవం విషయంలో రాజకీయ రంగు చూడకూడదు
- జహీరాబాద్ ప్రజలు ఇక మాటలు కాదు, సమాధానాలు కోరుతున్నారు
- నారీ శక్తి సంస్థ జాతీయ అధ్యక్షురాలు జ్యోతి పండాల్

2లో

# “తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతోంది




అభివృద్ధి కార్యక్రమాలు, సంగారెడ్డి జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి మంత్రి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖల సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అదేవిధంగా ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఐబీ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తదితరులు పూలమాలలు వేసి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రవైట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాలై ముద్దు



**ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన**

**- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రిన్సిపల్ లు , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో విద్యారంగాని అభివృద్ధి చెందుటకై సమీక్ష సమావేశం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ లు ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ తమ స్కూల్ కాలేజీలలో మౌలిక సదుపాయాల గురించి సర్పంచ్ కి వివరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే తక్షణమే స్పందించి మీ యొక్క సమస్య తీర్చుతారని, మన పాఠశాలలు, కాలేజ్, కార్పొరేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను డెవలప్మెంట్ మునుగోడు శాసనసభ్యులు రాజ్ గోపాల్ రెడ్డి సహాయ సహకారాలతో విద్యారంగాన్ని ఎంతో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తాం..ప్రస్తుతం విద్యా కాస్ట్లీ గా మారిపోయింది కావున తల్లిదండ్రుల మీద విద్య మోయలేని భారంగా తయారయిందని విద్యార్థినీ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఎన్నో పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగం పొందినటువంటి టీచర్ల ద్వారా విద్యను అభ్యసిస్తే విద్యార్థినీ విద్యార్థుల నేను భరోసాగా ప్రతి స్కూలుకు ఒక వార్డు సభ్యుణ్ణి ఇన్చార్జిగా ఏర్పాటు చేసి అనునిత్యం స్కూల్ లపై పర్యవేక్షణ ఉంటుందని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,కాలేజీ ప్రిన్సిపాల్, అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాలు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పై జ్యోతి పండాల్ ఫైర్..



**జహీరాబాద్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:** జహీరాబాద్ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం రాజుకుంది. నారీ శక్తి సంస్థ జాతీయ అధ్యక్షురాలు జ్యోతి పండాల్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యల కంటే ఇతర వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. జహీరాబాద్ లో మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు, వేధింపుల ఆరోపణలు వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబంధిత నాయకులు స్పందించడం లేదని ఆమె విమర్శించారు. మహిళల గౌరవం గురించి పెద్ద పెద్ద ప్రసంగాలు చేసే నాయకులు, తమ చుట్టూ జరుగుతున్న ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా, నిమ్జ్ రైతుల సమస్యలు, మార్కెట్ యార్డ్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, స్థానిక ప్రజా సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదని నిలదీశారు. ప్రజల కష్టాలపై స్పందించాల్సిన నాయకులు రాజకీయ ప్రచారాలకే పరిమితం అవుతున్నారని మండిపడ్డారు. జ్యోతి పండాల్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం జహీరాబాద్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాగా, ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నాయకుల స్పందన రావాల్సి ఉంది.

## హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్వీ నాయకులు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకుడు అఖిల్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలిసి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రజా జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం హరీష్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. “తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు హరీష్ రావు గారు సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం” అని అఖిల్ పేర్కొన్నారు.



# ఉద్యమకారులకు రూ.25 వేల పింఛన్, 250 గజాల స్థలం ఇవ్వాలి: టీయూజేఏసీ

**కొత్త కొత్తూరులో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.. ఉద్యమకారుల డిమాండ్లు**

**క్రైమ్ మిర్రర్ పాలేరు:** నేలకొండపల్లి: తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారునికి రూ.25 వేల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం, ఉచిత రైలు పాస్, ఉచిత బస్సు పాస్, తామ్రపత్రం ఇవ్వాలని టీయూజేఏసీ జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కొత్త కొత్తూరు గ్రామంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూజేఏసీ జిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులందరికీ జోహార్లు అర్పించారు."ఉద్యమానికి అనుగుణంగా అనేకమంది పోరాటాలకు వచ్చి, ఉద్యమం కోసం పోరాటం చేసి తెలంగాణను సాధించుకోవడం జరిగింది. తెలంగాణ సాధనలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలి. ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూజేఏసీ రాష్ట్ర నాయకులు మండడి వేంకటేశ్వరావు, తీగ రాములు, ఉద్యమ మండల నాయకులు గుగులోత్ ఆంజనేయులు, సురేపల్లి జ్ఞానరత్నం, ఉద్యమ నాయకులు కాకుమాని మల్లికార్జునరావు, సూరగని చిన్న యాకయ్య, మేకల వెంకటేశ్వర్లు, కార్లపూడి కోటయ్య, బానోత్ మోహన్, గుగులోత్ నాగేశ్వరావు, చింతల మధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన సర్పంచ్,ఎంపిడిఓ

**మునుగోడు క్రైమ్ మిర్రర్ జూన్ 2:** మునుగోడు గ్రామ పంచాయతీ 2 వ వార్డులో శ్రీరామోజు మాధవచారి నీలమ్మ దంపతుల ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహప్రవేశం లో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు ఎంపిడిఓ విజయ భాస్కర్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ఈ సందర్భంగా కుటుంబీకులు అతిథులను సన్మానించారు. సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు రాములు,కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.





# తెలంగాణ ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి: బీజేపీ డిమాండ్

**నేలకొండపల్లిలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు - కాంగ్రెస్‌పై బీజేపీ విమర్శలు**

**క్రైమ్ మిర్రర్ పాలేరు:** నేలకొండపల్లి భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మండల బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులు అందరికీ పింఛన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. "ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను మర్చిపోయింది" అని విమర్శించారు. "ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి" అని సుధాకర్ డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, మండల అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల ఉపాధ్యక్షులు పురణ దివాకర్, కొండా హర్షవర్ధన్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, మండల నాయకులు అల్లు కృష్ణారావు, కందరబోయిన గోపి, కొదమగుంట్ల స్వామిదాస్, బానోత్ శ్రీనివాస్, రావేళ్ల మురళి, దేశబోయిన వేణు, ఎలిగేటి గిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన స్ఫూర్తితో బీఆర్ఎస్ సంబరాలు

- **జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శివ**
- **తెలంగాణ అమరవీరుల త్యాగాలకు నివాళి : మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి**
- **తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుదాం : గోల్కొండ కిరణ్**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శివ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల శివ మాట్లాడుతూ, అనేక మంది ఉద్యమకారులు, విద్యార్థులు, యువత చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, యువత సంక్షేమం, సామాజిక ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. సూరారం మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరిగిందన్నారు. రైతులు, మహిళలు, యువతకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. సూరారం గ్రామ యూత్ అధ్యక్షులు దేవులపల్లి కేశవ్ మాట్లాడుతూ యువత తెలంగాణ చరిత్రను



తెలుసుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. తెలంగాణ కోసం పోరాడిన నాయకుల సేవలను గుర్తుంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

# వెల్మజాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**ప్రొఫెసర్ జయశంకర్ పటానికి నివాళులు అర్పించిన వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్**

**ఆత్మకూరు(ఎం),జూన్/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులు అర్పించి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు, సింగారం రమేష్ మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల అమరుల త్యాగాల ఫలితమే ఈరోజు తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు జరుపుకుంటున్నాం. ప్రాణ త్యాగం చేసిన అమరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈరోజు ఉపాధి హామీ కూలీల సమక్షంలో అమరవీరులకు నివాళులర్పించి ప్రాణ త్యాగం చేసిన వారికి జోహార్లు ముక్తకంఠంతో అర్పించడం జరిగింది. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి దిశలో తీసుకోవలసిన బాధ్యత అందరిపైన ఉన్నది. ప్రతి ఒక్కరం



కలిసికట్టుగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధనలో పాలు పంచుకోవాలని కోరుతున్నానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొడాలి మాధవి,వార్డ్ మెంబర్లు ఉపేంద్ర ,జ్యోతి ,మంజుల, పంజల రజిని ,శ్వేత, వినోద, రేణుక, శోభ, పావని, లక్ష్మి, మరియమ్మ, రజిత , లత, కోమలత, మనోహర, బుజ్జమ్మ ,యాదమ్మ ,సైదమ్మ, చంద్రయ్య ,సోమయ్య, బాలరాజు, యాదిరెడ్డి, కృష్ణ ,లింగయ్య , యాదగిరి ,యాదయ్య ,భిక్షపతి , మొదలగువారు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన రాఘవాపురం సర్పంచ్ యతీశ్వర్ గౌడ్

**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాఘవాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు గ్రామ సర్పంచ్ యరుకల యతీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శి,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంచడం జరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బందికి శానిటరీ కిట్స్ పంచడం జరిగింది.

## సాయిగూడెం నూతన పంచాయతీ కార్యదర్శి గ్యార విజయకుమార్‌కు బీఆర్ఎస్ ఘన సన్మానం

**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గ్యార విజయకుమార్ ని సాయిగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పరిపాలన అందించాలని, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యదర్శి నాయకత్వంలో గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత వేగం పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన కార్యదర్శి గ్యార విజయకుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు కృషి చేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజని బాల్‌రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు, కొండ చంద్రారెడ్డి, అంజద్, గోపు మహేందర్‌రెడ్డి, ముద్దేపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య, బొప్పాపురం వెంకటేష్, ముద్దేపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతికుమార్, ఆలేటి కర్ణాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్,గంగాధరి ఉప్పలయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా నూతన కార్యదర్శికి బీఆర్ఎస్ నాయకులు సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.




# ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయం: కర్రె చంద్రశేఖర్

**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మంగళవారం జూన్2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ మరియు తెలంగాణ తల్లి విగ్రహనికి పూలమాల వేసి తెలంగాణ అమరవీరులకు జోహార్ అర్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గౌడ శ్రీశైలం వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి కోట్లాది ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగునీరు, వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యంతదితర రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని తెలిపారు. అలాగే ఆలేర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య నాయకత్వం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని కర్రె చంద్రశేఖర్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి



విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆయన, తెలంగాణ ప్రజల ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కారింగుల కిష్టయ్య ,శిఖ నర్సింహులు,బిఆర్ఎస్వి అధ్యక్షులు మోటేశేఖర్,బరిగే రాజు, పుచ్చుల నర్సింహులు, ఓరుగంటి శ్రీధర్,కర్రె మల్లేష్ , ఒగ్గు కృష్ణ ,గోపి విజయ్ ,దాసరి మల్లేష్ ,పెద్దమ్మల బాలయ్య, ఒగ్గు సిద్దయ్య,పెద్దమ్మల సిద్ధులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయం: సుధీర్ కుమార్



**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి కోట్లాది ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగునీరు, వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని తెలిపారు. అలాగే ఆలేర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని సుధీర్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆమె ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆయన, తెలంగాణ ప్రజల ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజని బాల్ రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు,కొండ చంద్రారెడ్డి, అంజద్,గోపు మహేందర్ రెడ్డి, ముద్దెపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య,బొప్పాపురం వెంకటేష్, ముద్దేపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతి కుమార్, ఆలేటి కర్ణాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్, గంగాధరి ఉప్పలయ్య, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్ఐ సంతోష్**



**క్రైమ్ మిర్రర్ పాలేరు:** నేలకొండపల్లి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో ఎస్ఐ పి.సంతోష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ సిబ్బంది నివాళులర్పించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల ఆశయాలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎస్ఐ సంతోష్ పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో ఏఎస్ఐలు కోటేశ్వరరావు, లతీఫ్ షరీఫ్, హెడ్ కానిస్టేబుళ్లు ఖాసీం, హనుమంతరావు, పోలీస్ కానిస్టేబుళ్లు రామకృష్ణ, శ్రీనివాసు, హరి, రాము, సైదులు, నాగరాజు, రాజేష్, రమాదేవి, హోంగార్డులు బచ్చలకూరి శ్రీనివాసరావు, అక్కిరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈకార్యక్రమం అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని రాజుపేట, లక్ష్మి నర్సాపురంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎడ్లపల్లి నరసింహారావు,బాడిశ నాగ రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యడ్లపల్లి నర్సింహారావు జాతీయ జెండాను ఆవిష్కరించగా,బాడిశ నాగ రమేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాడీశ నాగ రమేష్ మాట్లాడుతూ 1969 నుండి దశలవారీగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది విద్యార్థులు,యువత ప్రాణాలను కోల్పోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కలను నెరవేర్చడానికి తన ప్రాణాలను లెక్కచేయకుండా కెసిఆర్ ఢిల్లీ గద్దెలను వణికించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని,తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కెసిఆర్ ముఖ్యమంత్రిగా తెలంగాణను అన్నీ రంగాలలో దేశంలోనే ముందు వరసలో నిలబెట్టి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొమరం ధనలక్ష్మి,కర్రి శ్రీను, కర్రీ శ్యాంబాబు, నిమ్మగడ్డ ప్రవీణ్,హుస్సేన్, సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ చాలెంజర్స్ పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన కరస్పాండెంట్ మంజుల**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని లిటిల్ చాలెంజర్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంజుల జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు జరిగాయని, ఆ మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి తమ వంతు సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ స్ఫూర్తిని చాటారు.



# వడ్లు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్

**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి రాజపేట మండలం బొందుగులలో మంగళవారం రోజు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పర్యటించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా వడ్లు కొనుగోలు చేయాలని అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం వల్ల రైతులు నష్టపోతున్నారు. సకాలంలో చెల్లింపులు, ధాన్యం లిఫ్టింగ్ చేసిన వెంటనే ఆలస్యం లేకుండా వారం రోజుల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం ఈ పరిస్థితుల్లో ఉన్న రైతులను చూసైనా బాకీ ఉన్న రైతు బంధు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు,గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్స్,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపానికీ పూలమాల వేసి నివాళులు అర్పించిన టిజేఎ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా



**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజేఎ)జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా, వారితోపాటు జర్నలిస్టులు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# పుల్లాయగూడెంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జెండా ఎగురవేసిన సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్**



**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - సర్పంచి నరముల రామలింగయ్య గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్,ఉపసర్పంచ్ తండ రమేష్,సెక్రటరీ శ్రీనివాసు,వార్డు మెంబర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

మండల కాంగ్రెసు పార్టీ కార్యాలయం ముందు జెండాను ఎగురవేసిన మండల పార్టీ అధ్యక్షుడు అనంత రెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి కందడి అనంతరెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిదులు,మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు,అనుబంధ సంఘాల నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించనైనారు.ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు నాయక్,మండల పరిషత్ అధికారి నారగోని శ్యామ్ కుమార్ గౌడ్,కార్యాలయ సిబ్బంది,హౌసింగ్ ఏఈ రవిచంద్రన్ మరియు జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## లింగరాజుపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్2/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి జెండా ఆవిష్కరించి గ్రామ పంచాయితీ సిబందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు,మరియు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొండం జరిగింది.



# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనం

బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

జాతీయ జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహాదేవపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అమరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే భాష, యాస, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా మరింత గౌరవాన్ని పొందాలని అన్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను గుర్తుంచుకోవాలని, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, యువత అభివృద్ధి,



గ్రామీణ ప్రాంతాల పురోగతికి అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రవణ్, ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు సాగర్ల రవి, కార్యదర్శి సంతోష్, పోచన్న, బీజేవైఎం నాయకులు వెంకటేష్, రాకేష్, చంటి, శ్రవణ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి, ప్రజల సుఖశాంతుల కోసం శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఘన సన్మానం

ఆలేరు నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన పార్టీ

**ఆత్మకూరు(ఎం),జూన్ 2/క్రైమ్ మిర్రర్:** జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎర్ర జాన్సన్, పూల నాగయ్య, తమ్మిడి పద్మారావు, మొగుళ్ళ దేశాయి రెడ్డి, ఆడెపు బాలస్వామి,మందుల విజయలను తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందడి మణిపాల్ రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పట్టణంలోని ఫ్రెండ్స్ క్లబ్ లోజరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు మలిదశ ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందడి మనిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1997 నుండి అనేక కష్ట, నష్టాలను ఓర్చి ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించి ఇలాంటి ఫలాలను పొందని ఉద్యమ



నాయకులను గుర్తించి ఘనంగా సన్మానించాలనే కవితక్క పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా నిజాయితీగల ఉద్యమ నాయకులను గుర్తించడంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ నిజమైన నిజాయితీగల ఉద్యమకారులను గుర్తించి స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి పింఛన్, హెల్త్ కార్డు, 250 గజాల ప్లాటు ఇచ్చి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

చిట్యాల మండలం లో గ్రామ పంచాయతీల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండా ఎగరవేసిన పెద్దకాపర్తి సర్పంచ్ కాటశీ వెంకటేశం మాట్లాడుతూ సకల జనులు ఎంతోమంది తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది మరోపక్క సంక్షేమం కోసం ఇందిరమ్మ గృహాలు ఉచిత కరెంటు రేషన్ కార్డులు సన్న బియ్యం విద్యార్థులకు ప్రభుత్వ స్కూళ్లలో చదువుకున్న వారికి ఉచిత బట్టలు పుస్తకాలు మధ్యాహ్న భోజనం సన్నబియ్యంతో విటమిన్లు ప్రోటీన్లు తో కూడిన స్నాక్స్ ఇవ్వడం రాగి జావా పాలు అనేక రకాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తుంది కనుకనే ఈసారి ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించినారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరుస సైదులు పంచాయతీ సెక్రెటరీ ఆర్ కృష్ణయ్య వార్డు సభ్యులు కురు యాదయ్య తెల్సూరి నరసింహ జల ప్రశాంత్ నీలకంఠం లింగస్వామి సాగర్ల నాగరాజు ఏర్పుల వెంకన్న గణేష్ చేకూరి తదితరులు పాల్గొన్నారు గుడిపాటి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో చిట్యాల మండలం ఎల్లికట్టే గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ



అధికారులతో కలిసి జండా ఆవిష్కరించిన చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల ను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం మా రాష్ట్ర కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగార్జున యాదగిరి, పాలకేంద్ర చైర్మన్ గుత్తా యాదగిరి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండకింది అశోక్ రెడ్డి, మచ్చ గిరి, వెంకన్న, ఎండి జాంగిర్, శంకరయ్య, పెంటయ్య, రాములు, శేఖర్, రామకృష్ణ, క్రాంతి కుమార్ ,నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అభివృద్ధిలో పోలీసుల పాత్ర కీలకం

- సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్....
- అభివృద్ధి, భద్రతలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శం....
- ప్రజల భద్రతే అభివృద్ధికి పునాది...

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2, 2026న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పరేడ్ కమాండర్ నుండి పోలీసు గౌరవ వందనాన్ని సీపీ స్వీకరించారు. తదనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆలపించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భం గా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ నేడు దేశవ్యాప్తంగా నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికాభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీపీ తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ పోలీసులు అనేక జాతీయ స్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలవడం రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిభకు నిదర్శనమన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో, అభివృద్ధికి అనుకూల వాతావరణం సృష్టించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సైబరాబాద్ ఒకటి అని డా.ఎం. రమేష్ తెలిపారు. ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, తయారీ పరిశ్రమలు, విమానాశ్రయం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మెట్రో రైలు, ఫ్లైఓవర్లు వంటి ప్రాజెక్టులు తెలంగాణను జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి, దేశాల నుంచి తెలంగాణకు వస్తున్న ప్రజలకు భద్రత, రక్షణను కల్పించడం పోలీసుల బాధ్యత అని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని సూచించారు. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్, తలసరి ఆదాయం వంటి కీలక సూచీలలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతి ప్రతి తెలంగాణ వాసి గర్వించదగ్గ విషయమని సీపీ అభివర్ణించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అలాగే బలిమెల ఘటనలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలాలను కేటాయించడం పోలీసు కుటుంబాల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అనంతరం విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి మహోన్నత సేవా పతకాలు, ఉత్తమ సేవా పతకాలు మరియు సేవా పతకాలను సీపీ చేతుల మీదుగా ప్రదానం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 2026 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. మహోన్నత సేవా పతకానికి అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. రవికుమార్, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి. అశోక్ ఎంపిక కాగా, ఉత్తమ సేవా పతకాలకు ఎస్ఐలు కె. శ్రీనివాస్, ఎస్. రాంబాబు, మహ్మద్ హాజీ మియా, ఏఆర్ఎస్ఐ కృష్ణ నరేడ్ల, ఏఎస్ఐ వి. వెంకట సూర్యనారాయణ రాజు ఎంపికయ్యారు.



అదేవిధంగా సేవా పతకాలకు సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన మరో 37 మంది అధికారులు, సిబ్బంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అభినందిస్తూ, వారి సేవలు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి షహీన్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వృద్ధాశ్రమం మరియు అనాథాశ్రమానికి చెందిన మొత్తం 28 మంది సభ్యులు (చిన్నారులు, సిబ్బంది) నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సీపీ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీమతి షహీన్ అఫ్రోజ్ మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు సామాజిక పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి, రాష్ట్ర ప్రగతి పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సైబరాబాద్ పోలీసుల ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో పాల్గొనడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, డబ్ల్యు అండ్ సీఎస్‌డబ్ల్యు డీసీపీ సృజన కరణం, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## అమరుల త్యాగాలు మరువలేనివి : సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ జూన్ 2 :** మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులకు మిఠాయిలు పంపిణీ చేసి పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, వివిధ వార్డుల సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పై జ్యోతి పండాల్ ఫైర్



**జహీరాబాద్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:** జహీరాబాద్ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం రాజుకుంది. నారీ శక్తి సంస్థ జాతీయ అధ్యక్షురాలు జ్యోతి పండాల్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యల కంటే ఇతర వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. జహీరాబాద్ లో మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు, వేధింపుల ఆరోపణలు వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబంధిత నాయకులు స్పందించడం లేదని ఆమె విమర్శించారు. మహిళల గౌరవం గురించి పెద్ద పెద్ద ప్రసంగాలు చేసే నాయకులు, తమ చుట్టూ జరుగుతున్న ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా, నిమ్జ్ రైతుల సమస్యలు, మార్కెట్ యార్డ్ కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు, స్థానిక ప్రజా సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదని నిలదీశారు. ప్రజల కష్టాలపై స్పందించాల్సిన నాయకులు రాజకీయ ప్రచారాలకే పరిమితం అవుతున్నారని మండిపడ్డారు. జ్యోతి పండాల్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం జహీరాబాద్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాగా, ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నాయకుల స్పందన రావాల్సి ఉంది.

# తెలంగాణ గర్వాన్ని చాటిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు



- సూరారం కాంగ్రెస్ శ్రేణుల్లో తెలంగాణ దినోత్సవ సంబరాల సందడి
- జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి
- అమరవీరుల త్యాగాలను స్మరించిన కాంగ్రెస్ నాయకులు, యువకులు
- పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువకులు, కార్యకర్తలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు చేసిన త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని అన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.

## హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్వీ నాయకులు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 02:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకుడు అఖిల్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తో కలిసి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రజా జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం హరీష్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. "తెలంగాణ ప్రజల అభిమాన నాయకుడు హరీష్ రావు గారు సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం" అని అఖిల్ పేర్కొన్నారు.



# ఉద్యమకారుల గుర్తింపు పై ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలి

- తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షులు పల్లపు బుద్ధుడు.



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు గుర్తింపునిచ్చేందుకు ప్రత్యేక కమిటీ నిర్ణయించి వాటి విధివిధానాల ద్వారా యావత్తు తెలంగాణ ఉద్యమకారులను గౌరవించే విధంగా నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం పట్ల మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్ధుడు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలకు తగిన గుర్తింపు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి ప్రభుత్వం చేపట్టిన చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితర వర్గాలకు న్యాయం జరిగేలా కమిటీ పారదర్శకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈనెల 4న జరిగే కే కేశవరావు ప్రత్యేక కమిటీ సమావేశం విధి విధానాలు త్వరగా ప్రకటించి ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రకటన చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టే ఈ నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి పేరు ప్రఖ్యాతలు ఉంటాయని తెలిపారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ దే: ఎమ్మెల్యే మల్లి

- జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మల్కాజిగిరి నియోజకవర్గ తెలంగాణ ఉద్యమ నాయకుడు జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం మల్కాజిగిరి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్ గిరి నియోజకవర్గ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి చావంచుల వరకు వెళ్లి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్దే అని గుర్తు చేశారు. కెసిఆర్ పాలన రాష్ట్రానికి శ్రీ రామరక్ష అని పదేండ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ ది అన్నారు.కేసీఆర్ స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంతోనే తెలంగాణ కల సకారమైందనీ, బిఆర్ఎస్ పార్టీ పుట్టడం వల్లే తెలంగాణ ప్రజలు, ఆత్మగౌరవంతో, సంతోషంగా,ముందుకు సాగుతున్నారన్నారు.కెసిఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని అన్నారు. స్థానిక నేతలు ప్రజల ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పోరాడిన ఉద్యమకారులను వారి విశిష్ట సేవలను స్మరించుకుంటూ వారిని అభినందిస్తూ యావత్ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన పోరాటం మరువలేనిదని గుర్తు చేసుకుంటూ అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు కేసీఆర్ వెంట నడిచి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తామని నాయకులందరూ ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సునీత రాము యాదవ్, మురుగేష్, వీరేశం యాదవ్, ఖలీల్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, నర్సింగ్, ఉపేందర్, నీలం సతీష్, కాటంరాజు, బాబు పటేల్, సిద్ది రాములు, కృష్ణమూర్తి గౌడ్, శేఖర్ గౌడ్, గంగాధర్ కృష్ణ, సైదులు, కృష్ణ గౌడ్,నరహరి, కరీం,రమేష్, భాగ్యనంద్, భిక్షపతి,రాము యాదవ్, సతీష్, సిక్క ప్రభాకర్,, శ్రీనివాస్ గౌడ్ రాములు,పిట్ల శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, ఇస్మాయిల్, విఠల్ , జనార్దన్, నవీన్, కుమార్, కిరణ్,శ్రీకాంత్, రజనీ గౌడ్, జ్ఞానేష్, ఫరీద్, నవాబ్, ప్రభాకర్ రెడ్డి, నర్సింగ్ రావు,శ్రీధర్, లక్ష్మణ్, శ్రీధర్, దేవా సంధ్య, వైశాలి, శాలిని, అనిల్, రామచందర్, పిఎస్ శ్రీనివాస్, నర్సింగ్ రావు, వంశీ, శ్రీనివాస్, ఉమాపతి, మల్లేష్, జంగా రాజు, బాబన్న, వెంకటేష్, వహీద్, వేణు యాదవ్, సురేష్, బాలకృష్ణ, సాయి, జోగు శ్రీనివాస్, దినేష్, సత్తయ్య, శంకర్, వెంకటేష్, విక్రమ్,రాంబాబు,మధు, కృష్ణ,ప్రభాకర్,మరియు భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శిల్పారామం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవా వేడుకలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సృజన కల్చరల్ మరియు లిటరరీ ఆర్గనైజేషన్ చైర్మన్ శ్రీమతి అంజనా చౌదరి రెండు రోజుల "తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను" శిల్పారామం యంపీ థియేటర్ లో నిర్వహిస్తున్నారు.. డాక్టర్ మైథిలి అనూప్ బృందం మోహినియాట్టం, శ్రీమతి అర్చన మిత్ర బృందం కథక్ నృత్యం, శ్రీమతి వైదేహి సుభాష్ వారి బృందం భరతనాట్యం, శ్రీమతి దింపే బైస్య సత్రియా నృత్యం, శ్రీమతి సౌమ్య జైనిక్ గౌడీయ నృత్యం, శ్రీమతి అర్పిత పాణి బృందం ఒడిసి నృత్యం, శ్రీ టెక్రామ్ వర్మ బృందం బైగా నృత్యం, శ్రీమతి శోభన మిశ్రా మణిపురి డాన్స్ ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి సౌమ్య మిశ్రా ఐపిఎస్ , స్పెషల్ ప్రిన్సిపాల్ సెక్రటరీ , కల్చర్ అండ్ టూరిజం శ్రీమతి వాణి ప్రసాద్ ఐఏఎస్ , స్పెషల్లీ డిప్యూటీ కలెక్టర్ మేడ్చల్ మల్కాజిగిరీ శ్రీమతి చంద్రావతి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

